

# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 09 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 10


# మంత్రిపై రాములు నాయక్ ఫైర్

### నా నియోజకవర్గంలో నీ పెత్తనమేంటి..? అంటూ విమర్శలు



**వైరా టౌన్, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** నా నియోజకవర్గంలో నీ పెత్తనమేంటి అంటూ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై వైరా ఎంఎల్‌ఏ రాములు నాయక్ ఫైర్ అయ్యారు. వేదిక మీద నుండే మంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలిచ్చారు. దీంతో బిఆర్ఎస్‌లోని గ్రూపు విబేధాలు భగ్గుమన్నాయి. దళిత బంధు విషయంలో రాములు నాయక్ ఘాటు విమర్శలు చేసినట్లు కనిపిస్తోంది. వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం వైరా నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ నాయకుల, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఎంఎల్ఏ రాములు నాయక్ ఎంపిక 2లో..

# రుణమాఫీ పూర్తి చేయాలి

**-3,41, 23 మంది రైతులకు రుణమాఫీ**

**-ఆర్వోఎఫ్ఆర్ పట్టా రైతులకు కొత్త పంట రుణాలివ్వాలి**

**-సమీక్షా సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 8(మనం బ్యూరో) :** రైతు పంట రుణమాఫీని ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంట రుణమాఫీ పై చేపట్టిన ప్రత్యేక జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అండగా ఉండాలనే సదుద్దేశంతో ప్రభుత్వం రుణమాఫీ చేపట్టిందని అన్నారు. 1 ఏప్రిల్, 2014 నుండి 11 డిసెంబర్, 2018 వరకు మంజూరు చేయబడిన/పునరుద్ధరణ పంట రుణాలు రుణమాఫీకి అర్హమని ఆయన తెలిపారు. 11 డిసెంబర్, 2018 నాటికి బకాయి మొత్తం పరిగణిస్తారని, ఒక కుటుంబానికి ఒక లక్ష వరకు పంట రుణ మాఫీ వర్తిస్తుందని ఆయన అన్నారు. జిల్లాలోని 3 లక్షల 41 వేల 23 మంది రైతులకు ఈ పంట రుణమాఫీ అందుతుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు మొదటి విడత క్రింద రూ. 25 వేల రుణం వరకు 20891 మంది రైతులకు రూ. 26.759 కోట్లు, రెండో విడత క్రింద 2లో..

# మంత్రి పువ్వాడ కు అభినందనల వెల్లువ

**మంత్రిగా నాలుగేళ్ళు పూర్తి చేసుకోవడం పట్ల పలువురి హర్షం**

**ఖమ్మం క్యాంపు కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు..**

**కార్యకర్తలు, ప్రజల మధ్య కేక్ కటింగ్..**



**ఖమ్మం, సెప్టెంబర్ 8(మనం బ్యూరో) :** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన టీఆర్ఎస్ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పలు పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వైద్యులు, జర్నలిస్టులు ఆయనను కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీడియోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులు, నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధుల నడుమ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామీ వారి దేవాలయం నుండి ప్రత్యేకంగా వచ్చిన అర్చకులు మంత్రి పువ్వాడకు వేదాశీర్వచనాలు ఇచ్చి భద్రాద్రి రామయ్య ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సుడా చైర్మన్ విజయ్కుమార్, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డివి, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల 2లో..

# దాగుడుమూతలకు ఫుల్ స్టాప్

**– కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం**





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (మనంప్రతినిధి):** నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షులు ఎవరనేది ప్రశ్నార్థకంగా ఉండేది. అన్ని సందేహాలకు ఫుల్ స్టాప్ పెడుతూ భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తోపాటు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ, వారికి నియామక పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో మండలాధ్యక్షులు టౌన్ అధ్యక్షులు ఎవరనేది ప్రశ్నార్థకంగా ఉండేది. డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య స్వయంగా మండలాధ్యక్షులకు టౌన్ అధ్యక్షులకు నియామక పత్రాలను అందించడంతో కాంగ్రెస్ పార్టీలో ఇప్పటివరకు ఉన్న సందేహాలు పటాపంచలయ్యాయని చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ స్వతంత్ర భావాలు ఎక్కువ, అన్ని వర్గాల మనోభావాలను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందనేది జగమెరిగిన సత్యమే. పార్టీలో బహు నాయకత్వం ప్రభావం ఎక్కువగా ఉంటున్న విషయం పాఠకులకు విదితమే. ఏడాది క్రితం ఎఐసిసి నేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర అనంతరం, జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డ నాటినుండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో డీలా పడిందనే చెప్పుకోవచ్చు. ఈ తొమ్మిదేళ్ల సమయంలో, గతంలో కాంగ్రెస్ పార్టీలో 2లో..

# మార్కెట్‌లో లైసెన్సులు పంపిణీ

## మంత్రి పువ్వాడకు ఘనస్వాగతం ః పత్తి మార్కెట్ వరకు ర్యాలీ

**ఖమ్మం, సెప్టెంబర్ 8(మనం న్యూస్) ః** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు అర్హులైన వారికి మంజూరు చేసిన లైసెన్స్ ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజర య్యారు. తొలుత మూడు బొమ్మల సెంటర్ నుండి పత్తి మార్కెట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. రవాణా శాఖ మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టి నేటికీ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి పువ్వాడ కు పలువురు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం లైసెన్స్ లు పొందిన 150 మందికి మంత్రి స్వయంగా అంద చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం మార్కెట్ వరంగల్ ఎనుమాముల మార్కెట్ తో పోటీ పడుతోందని, మన మార్కెట్ కు పక్క జిల్లాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా సరుకు వస్తుందని అన్రాఉ. ఎవరైతే కుటుంబ సభ్యులు పోయారో వారికి కూడా లైసెన్సులు ఇప్పిచాం. దొరెపల్లి శ్వేత చైర్మన్ అయిన దగ్గర నుండి లైసెన్సులు ఇవ్వాలని ప్రతి నిత్యం అడిగేవారు. నేను దేనికి భయపడను.. కానీ అవినీతికి భయపడతా. కొంతమంది ఎచ్చిపిచ్చి మాటలు మాట్లాడతారు. వారి స్థాయి మరిచి అబద్ధాలు ప్రచారం చేస్తారు. కాని ప్రజలకు అన్ని తెలుసు.అర్హులైన వారికి మాత్రమే లైసెన్సులు ఇవ్వండి అని సూచించా. అలానే ఇస్తున్నామన్నారు. అర్హులైన వారి వద్ద నుండి అధికంగా ఒక్క రూపాయి కూడా వసూలు చేయకూడని హెచ్చరించా. ఇతర జిల్లాలో లైసెన్స్ మంజూరులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముందుగా అర్హులైన 150 మందికి లైసెన్సులు మజూరు చేశాం. మరో 20 మందికి లైసెన్స్ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సంవత్సరం అకాల వర్షాల కారణంగా మిర్చి పంట ఎక్కువగా పండలేదు. నా హయాంలో దాదాపు గా 300 మందికి లైసెన్సులు మంజూరు చేశాం. మీ వల్ల మార్కెట్ నడవడం కారణంగా వ్యవసాయ రంగానికి, రైతులకు సాయం చేస్తున్నాం. ఈ రోజు ఖమ్మం మున్సిపాలిటీకి రూ.100 కోట్లు మంజూరు చేపించుకుని వచ్చాను. ఒకప్పుడు కొంతమంది దుర్బుద్ధితో ఇక్కడి నుండి మార్కెట్ తరలిపోతుందని దుష్ప్రచారం చేశారు. 75 ఏళ్ల భారతంలో ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి వచ్చింది ఇప్పుడే.మరొక్కసారి అవకాశం వస్తే హైదరాబాద్ తర్వాత ఖమ్మం నగరం అన్నట్లుగా అభివృద్ధి చేసి చూపుతానన్నారు. మీరంతా అప్రమత్తంగా ఉండాలి.. ఎన్నికలు రాగానే కొంత మంది గజకర్ణ గోకర్ణ వేషాలు వేసుకొని వస్తారు. ఇంత అభివృద్ధి చెందిన ఖమ్మం నియోజకవర్గాన్ని మళ్లీ తిరిగి వెనుకకు నెట్టాలని చూస్తారు. తస్మాత్ జాగ్రత్త.రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ఈ భూమి పుత్రుడికి అవకాశం ఇవ్వాలని కోరారు. పక్క ఊరు వాడు వచ్చి ఇక్కడ పోటీ చేస్తే గెలిచాడు అంటే వాడు తిరిగి వాడి ఇంటికి వెళ్తాడు. నేను కానీ మా నాయన కానీ ఖమ్మం నియోజకవర్గాన్ని పట్టుకుని ఉన్నాం. ఇక్కడికి పోయేది లేదు. ఈ నియోజకవర్గం మా ఇల్లు.. మీరంతా నా కుటుంబ సభ్యులు. సీఎం కెసిఆర్‌ని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించండి. లైసెన్సులు పొందిన వారు ఇతరులకు భినామీలు కాకూడదు. నేను 150 కి 150 మందికి లైసెన్సులు ఇవ్వాలని వచ్చా. కానీ కేవలం 22 మందే రుసుము చెల్లించారంట.. మిగతా వారు కూడా ఆ రుసుము చెల్లించండి అని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోరేపల్లి శ్వేత మాట్లాడుతూ మంత్రి పువ్వాడ అజయ్ గురించి కూడా చాలా మందికి తప్పుగా ప్రచారం చేశారు. అభివృద్ధి, సంక్షేమం పట్ల చాలా మందికి ఉన్న ఎన్నో అపోహలను తొలగించాం. అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ మొదటి విడత కింద 150 మందికి లైసెన్సుల అందిస్తున్నాం. ఎన్నికలు ముందున్నప్పటికి పేదలకు న్యాయం జరగాలన్న సంకల్పంతోనే మంత్రి పువ్వాడ సూచనల మేరకు లైసెన్సులు మంజూరు చేస్తున్నామన్రాఉ. నిజాయితీతో నిబద్ధతతో ఇంత పారదర్శకంగా లైసెన్సులు ఎవ్వరూ ఇవ్వలేదు. లైసెన్సుల మంజూరులో ఎటువంటి పైరవీలు లేకుండా మంజూరు చేస్తున్నాం. మంత్రి పువ్వాడ అజయ్ మంత్రిగా 4 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు పాలకవర్గం, మార్కెట్ ఉద్యోగులు, వ్యాపారులు, రైతుల తరుపున మా శుభాకాంక్షలు తెలుపుతున్నామనానరు. ఖమ్మం జిల్లాలో గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తేనే చాలా గొప్పగా ఫీల్ అయ్యేవాళ్ళం.. కానీ మంత్రి పువ్వాడ అజయ్ రూ.3 వేల కోట్లతో అభివృద్ధి చేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి పువ్వాడ అజయ్‌ను మరోసారి గెలిపించుకుందామన్నారు.



# గన్నవరం చెక్ పోస్ట్ వద్ద 87 కేజీలు గంజాయి పెట్టివేత

**వైరా రూరల్, సెప్టెంబర్ 8(మనం న్యూస్) ః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 17 లక్షల రూపాయల విలువైన గంజాయిని శుక్రవారం మధ్యాహ్నం వైరా పోలీసులు పట్టుకున్నారు. కారులో అక్రమంగా తరలిస్తున్న 87 కేజీల గంజాయితోపాటు గంజాయిని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. తెలంగాణలో త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు అయిన వైరా మండలంలోని గన్నవరం క్రాస్ రోడ్ లో పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ చెక్ పోస్ట్ లో శుక్రవారం వైరా ఎస్ఐ మేడాప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు తనకి నిర్వహించారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెమలి గ్రామం నుంచి వైరా వైపు వస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు పోలీసులకు అనుమానస్పదంగా కనిపించింది. దీంతో ఆ కారును చెక్పోస్ట్ వద్ద ఆపి తనిఖీలు చేశారు. ఈ తనిఖీలోకారుడీకిలో సుమారు 87 కేజీల గంజాయి పట్టుబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరు నుండి మహారాష్ట్రకు ఈ గంగాయిని సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. సీలేరు నుంచి వయా తిరువూరు నెమలి ద్వారా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి మహారాష్ట్రకు గంజాయిని అక్రమంగా సరఫరా చేసేందుకు నిందితులు ప్రయత్నించారు. పోలీసులకు పట్టుబట్టడంతో వెనుక వస్తున్న మరో కారులోని నిందితులు పోలీసులకు చిక్కకుండా రూటు మార్చి పరారయ్యారు. ఆ కారులో మరో ముగ్గురు నిందితులు ఉన్నట్టు సమాచారం సూర్యాపేట జిల్లా లాల్ సింగ్ తండాకు చెందిన ఆంగోతు నాగరాజు ధరావత్ కృష్ణ. అక్రమ గంజాయి రవాణాకు పాల్పడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను మధిర కోర్ట్ లోరిమాండ్ చేసినట్టు వైరా సీఐ నునావత్ సాగర్ తెలిపారు. అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకున్న వైరా ఎస్ఐ మేడా ప్రసాద్ తో పాటు పోలీస్ సిబ్బందిని చెక్ పోస్ట్ సిబ్బందిని వైరా ఏసిపి ఎంఎ రెహమాన్ సీఐ నునావత్ సాగర్ ప్రత్యేకంగా అభినందించారు.

# రుణమాఫీని పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రూ. 25 వేల నుండి రూ. 50 వేల మధ్య గల 19443 మంది రైతులకు రూ. 66.43 కోట్లు అందించినట్లు ఆయన తెలిపారు. మూడో విడత క్రింద రూ. లక్షా పది వేల వరకు రుణం ఉన్న 53222 మంది రైతులకు రూ 297.251 కోట్లు అందించినట్లు మంత్రి అన్నారు. డిబిటి క్రింద ఫెయిల్ అయి పంట రుణమాఫీ అందని కేసులు 582 ఉన్నట్లు, వీరి జాబితాను తీసుకొని సమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. పంట రుణమాఫీ విషయమై సమాచారం రాని రైతులు, సంబంధిత క్లస్టర్ రైతువేదికలో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు కారణం తెలుసుకొని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. లక్షకు పైగా రుణం ఉన్నవారికి లక్ష రూపాయల పంట రుణమాఫీ అవుతుందని ఆయన తెలిపారు. సంబంధిత శాఖలచే సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి, సమస్యలు ఉంటే పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా రైతులకు క్రొత్త పంట ఋణాలివ్వాలని మంత్రి అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, వ్యవసాయ, సహకార శాఖలు క్రియాశీలక పాత్ర పోషించాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో పట్టాదారు పాస్ పుస్తకాలు లేక ప్రత్యేక సమస్యలతో రైతులకు పంట రుణమాఫీ అందడం లేదని, ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. బ్యాంకర్లు ఏ రైతుకు పంట రుణమాఫీ అందజేశారో జాబితా కలెక్టర్, వ్యవసాయ శాఖకు సమర్పించాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను బ్యాంకర్లు ఆపవద్దని, మానవతా దృక్పథంతో ఉన్న సమస్యగా అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు. జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్ మాట్లాడుతూ, పంట రుణమాఫీ పై అవగాహన కల్పించాలన్నారు. రైతు వేడుకల్లో రుణమాఫీ జాబితా ప్రదర్శించాలన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, వ్యవసాయ అధికారులు, రైతులకు పంట రుణమాఫీ పై అవగాహన కల్పిస్తామన్నారు. పంట రుణమాఫీ నిధులను పంపిణీ చేయడానికి ఆధార్ నెంబర్ల ద్వారా రైతుబంధు ఖాతాలను గుర్తించడం, బ్యాంకులు, ఎన్పిసిఐ సహకారంతో రైతులకు అందేలా చూడడం చేస్తామన్నారు. వ్యవసాయ, సహకార, బ్యాంకింగ్ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రక్రియ పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ చేస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, బ్యాంకింగ్ కంట్రోలర్లు, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడకు అభినందనల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఖమ్మం, కొత్తగూడెం ఆర్‌టిఏ మెంబెర్స్ వల్లభనేని రామారావు, గూడపాటి శ్రీనివాస్, కార్పొరేటర్ లు, వివిధ శాఖల ప్రభుత్వం అధికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు, తదితరులు మంత్రికి శాలువాలు కప్పి సత్కరించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్హసన్, ఆర్వీఎస్ సాగర్, నందగిరి శ్రీను, దాసరి రవికుమార్, శాబాసు జ్యోతి, స్వప్న తదితరులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు మంత్రికి శుభాకాంక్షలు చెప్పి కేక్ కట్ చేయించారు.

# దాగుడుమూతలకు ఫుల్ స్టాప్

(మొదటి పేజీ తరువాయి)

పని చేసిన వారు, కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన ప్రజాప్రతినిధులు చాలామంది పార్టీని వదిలి పాలకపక్షమైన అధికార పార్టీలో చేరిపోయారు. కానీ అధికారం అనుభవించడానికి ఏ అవకాశాలు లేకపోయినా, పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, కేవలం పార్టీ కోసమే పని చేస్తూ, తమ సొంత ఖర్చులతో పార్టీ జెండాని మోస్తూ పార్టీని బ్రతికించుకున్న నాయకులు కార్యకర్తలు అనేకమంది జిల్లా వ్యాప్తంగా ఉన్నారనేది నగ్న సత్యం. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీలో మేం అంటే మేమే మండలాధ్యక్షులం అంటూ, పలువురు నాయకులు పత్రికా ప్రకటనలు ఇచ్చుకోవడం, పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం, జరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసీసీ ఆధ్వర్యంలో, జిల్లాలోని అన్ని మండలాలకు, టౌన్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను నియమిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే , జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను నియమిస్తూ నియామక పత్రాలను వారికి అందించడం సంచలనంగా మారింది. మాజీ ఎంపీ పొంగలేటి శ్రీనివాసరెడ్డి సీఎం కేసీఆర్ ను వివేధిస్తూ, బిఆర్ఎస్ పార్టీని వీడి, ఎన్నో రకాలుగా ఆలోచించి, చివరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొంగులేటి చేరిక ముందు నుండి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపులుగా ఉంటున్నప్పటికీ, పార్టీ పిలుపుమేరకు ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య జిల్లాలోని మండల టౌన్ పార్టీ అధ్యక్షులు నియామకాలు చేస్తూ అందరికీ నియామక పత్రాలు అందించడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎవరున్నారు ? అనే సందేహాలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లైంది.

**ఎవరెవరంటే....**

భద్రాచలం సరెళ్ళ నరేష్, దుమ్ముగూడెం లంకా శ్రీనివాసరావు, చర్ల ఆవుల విజయభాస్కర్ రెడ్డి, బూర్గంపాడు దుర్గంపూడి కృష్ణారెడ్డి, అశ్వాపురం ఓరుగంటి బిక్షమయ్య, మణుగూరు మండలం పెరినాకి నవీన్, మణుగూరు టౌన్ బోనగిరి శివ సైదులు, పినపాక గొడిసాల రామనాథం, కరకగూడెం సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పినపాక నియోజకవర్గం లోని ఆళ్లపల్లి మండలానికి పాయం రామనరసయ్య, గుండాల మండలానికి ముత్యమాచారి, కొత్తగూడెం టౌన్ కు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండలానికి సకినాల వెంకటేశ్వరరావు, చుంచుపల్లికి అంతోటి పాల్, పాల్వంచ టౌన్ నూకల రంగారావు, పాల్వంచ మండలం కొండెం వెంకన్న గౌడ్, సుజాతనగర్ చింతలపూడి రాజశేఖర్, ఇల్లందు టౌన్ దొడ్డ డానియల్, ఇల్లందు మండలం పులి సైదులు, టేకులపల్లి భూక్య దేవానాయక్, దమ్మపేట మద్దిశెట్టి సత్యప్రసాద్, చండ్రుగొండ దారం గోవిందరెడ్డి, ములకలపల్లి తాండ్ర ప్రభాకర్ రావు, అన్నపురెడ్డిపల్లి వనమా గాంధీ, జూలూరుపాడు మాలోత్ మంగీలాల్ నాయక్ లకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాలను అందజేశారు. దీంతో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్షులుగా ఎవరికి వారే చలామణి అవుతున్న నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య నియామక పత్రాలు అందజేస్తూ అనుమానాలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లైంది.

# మంత్రిపై రాములు నాయక్ ఫైర్

చేసిన దళితబంధు జాబితా కాకుండా ప్రస్తుత బిఆర్ఎస్ ఎంఎల్ఏ అభ్యర్థి బాణోత్ మదన్‌లాల్ తయారు చేసిన జాబితాను అధికారులు పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రి అజయ్ కారణమని ఎంఎల్ఏ ఆరోపణ. అందుకే మంత్రిపై ఫైర్ అవుతూనే నాయకుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్, కేటీఆర్ యువరాజులా సుపరిపాలన చేస్తుంటే మంత్రి అజయ్ మాత్రం సామంతు రాజులా ఎక్కువ చేస్తున్నారని మండిపడ్డారు. సిట్టింగ్ ఎంఎల్ఏను గౌరవించాలని తెలియదా అంటూ ప్రశ్నించారు. ప్రోటోకాల్‌ను అగౌరవ పరుస్తూ తనను ఎందుకు మానసికంగా వేధిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయవద్దని, మీరు టికెట్ ఇప్పించుకోవచ్చు. వచ్చింది మా బావ మదన్‌లాల్‌కే. అతను గెలిపించుకుంటాం. ఇద్దరి గిరిజనుల మధ్య చిచ్చు పెట్టవద్దని హితవు పలికారు. రాములు నాయక్ చేసిన వ్యాఖ్యలు జిల్లాలో సంచలనం రేపాయి.

# కార్యకర్త నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా..





**కల్లూరు, సెప్టెంబర్ 08( మనం న్యూస్):** కష్టపడి పనిచేసి నిజాయితీగా ఉండేవారికి పదవుల కోసం ప్రాకులాడాల్సిన అవసరం లేదని, పనితీరును బట్టి పదవులు ఉంటాయని మాదుగుల చిన్న కృష్ణయ్య విషయంలో నిజం కాబోతుందని చెప్పవచ్చు. మండలంలో సరిహద్దు ప్రాంతమైన చిన్నకోరుకొండి గ్రామంలో బిజెపి గ్రామ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానం మొదలై సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అర్హత కలిగిన స్థాయికి ఎదగడం మండలంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలియవచ్చింది. శుక్రవారం హైదరాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నాడు. 2005లో మధిర ప్రైవేట్ కళాశాల నందు బి యస్సి పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీలో యం బి ఏ పూర్తి చేసిన పి జి విద్యార్థి. తెలంగాణ ఉద్యమంలో ఏబీవీపీ విద్యార్థి విభాగం నందు తెలంగాణ కోసం ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజీ 2009 నుంచి తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారుడు. నవంబర్ 28 ఓయూ జాక్ ఏర్పడినప్పటినుంచి అనేక ఆందోళన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని 2014 వరకు తెలంగాణ పోరాటంలో అలుపెరగని ఉద్యమనేతగా ఉన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో భారతీయ జనతా పార్టీలో చేరాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. తన స్వగ్రామమైన చిన్నకోరుకొండి బిజెపి కార్యకర్తగా, గ్రామ అధ్యక్షులుగా పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొనేవాడు. మాదుగుల చిన్నికృష్ణ పనితనం ఆయన సేవలో పార్టీకి చాలా అవసరమని గమనించిన బిజెపి మండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ 2019 మండలంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎవరు ఏం చేస్తున్నారనేది అధిష్టానం చూస్తూనే ఉంటుంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా పార్టీలో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పజెప్పారు. పార్టీలో తన బాధ్యతను నయవంచన లేకుండా నిజాయితీగా నిర్వహిస్తున్న క్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించద్దారు. ప్రజలకు మరింత చేరువ అవ్వాలని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పార్టీలో చురుగ్గా పనిచేస్తూ సత్తుపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి శుక్రవారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలంతా భారతీయ జనతా పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశీర్వదించాలని బిజెపి కార్యకర్తలను, ప్రజలను కోరుతున్నట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.

## డ్రై డే ను పకడ్బందీగా చేపట్టాలి

### ... పలు ప్రాంతాల్లో కలెక్టర్ పరిశీలన



**ఖమ్మం, జూలై 21(మనం బ్యూరో) :** డ్రై డే ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డ్రై డే ను పురస్కరించుకుని రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ లో పర్యటించి ప్రజల్లో డెంగ్యూ దోమల నియంత్రణ, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ, వృధాగా ఉన్న వస్తువులు, నీరు నిల్వ ఉన్న వస్తువులు ప్రదేశాలను పరిశీలించి, నీటి నిల్వతో డెంగ్యూ దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ పాజిటివ్ కేసు విషయంలో తీసుకున్న చర్యలు గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. దోమల నియంత్రణతో వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన తెలిపారు. ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే లుగా పాటించాలన్నారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. దోమల నివారణకు యాంటీ లార్వా కార్యాచరణ చేయాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల వృద్ధిని కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి.వి. అప్పారావు, జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, రఘునాథపాలెం ఎంపిడివో రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాస రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ కె. లలిత, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలపై కదం తొక్కిన ఎర్రదండు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, పేదలపై పెంచిన భారాలకు వ్యతిరేకంగా శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రదండు కదం తొక్కింది. స్థానిక పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదలపై మోపిన భారాలను తక్షణమే నియంత్రించాలంటూ నినదించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి మాట్లాడుతూ పేదల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి గృహలక్ష్మి ఇల్లు మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు మాట్లాడారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టేకోల వెంకన్న, మారుతి కొండలరావు, మందడపు మురళీ కృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, దండా సూర్యనారాయణ, తెల్లమేకల శేషుబాబు, పెదపాక భాస్కర్, చింతలపాటి భాస్కర్, గాదె వెంకటేశ్వర్లు, రావెళ్ల అజయ్, పొపినేని బాబు, కె.వి చారి, దుగ్గి నరసింహారావు, మారుతి సూర్యనారాయణ, దుగ్గి జానమ్మ పాల్గొన్నారు.

## ఓటరు జాబితా రూపకల్పన సమీక్ష

### ...రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ సమావేశం



**ఖమ్మం, సెప్టెంబర్ 8:** స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పన పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు నమోదుకు ఈ నెల 19 వరకు గడువు ఉన్నట్లు, అర్హులైన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నెల 26, 27, ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యాచరణ చేపట్టి, ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులను, ఫారం-6,7,8 లతో అందుబాటులో ఉంచి కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అట్టి ప్రత్యేక కార్యాచరణ లో ఫారం-6 క్రింద 12084, ఫారం-7 క్రింద 3044, ఫారం-8 క్రింద 4359 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. దరఖాస్తులపై విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సైతం బూత్ స్థాయి అధికారులకు సహకరిస్తూ స్పష్టమైన జాబితా రూపొందించడానికి సహకరించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ఇవిఎం డిమాన్ స్ట్రేషన్ కేంద్రాలను ఇప్పటివరకు 12478 మంది సందర్శించినట్లు, 11630 మంది మాక్ ఓట్ వేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొబైల్ డిమాన్ స్ట్రేషన్ వాహనాలు 822 పోలింగ్ కేంద్రాలలో ప్రచారం చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎలక్షన్ డిటి అన్సారీ, ఆప్ పార్టీ ప్రతినిధులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, సీపీఐ పార్టీ ప్రతినిధి పి. వెంకటేశ్వరరావు, ఐఎన్ సి ప్రతినిధి ఎన్. సత్యం బాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టిడిపి ప్రతినిధులు కె. కరుణాకర్, పిటిఆర్. కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కీమ్‌లు బీఆర్ఎస్ పథకాలు

### ...అర్హులైన పేదలకు గృహ లక్ష్మి,డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి. ...సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ...ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయ ఎదుట ధర్నా




**ఖమ్మం, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** ప్రభుత్వ స్కీంలు బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఎన్నికలకు ఆరు, మూడు నెలల ముందు ప్రకటించే పథకాలు మోసపూరితమని అన్నారు. ఈ పథకాలనైనా 'గులాబీ' పథకాలుగా కాకుండా అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతోందని అన్నారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు రాయితీలిస్తూ సామాన్యులపై భారాలు మోపుతున్నారని అన్నారు. సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో నున్నా నాగేశ్వర రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. కార్పొరేట్, పెట్టుబడిదారుల రాయితీ కోసం చేసిన అప్పుల భారం ప్రజలపై మోపుతున్నారన్నారు. పెట్టుబడిదారులకు 10% పన్ను తగ్గించి, సామాన్యులపై 18% పన్ను భారం వేస్తున్నారని తెలిపారు. వెంటనే ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, పిన్నింటి రమ్య, దొంగల తిరుపతి రావు, 2, 3 టౌన్, అర్బన్ మండల కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీను, బత్తిన ఉపేందర్, నాగసులోచన, బేగం, కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, పార్టీ సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సైదులు,తదితరు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వైరాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**కారేపల్లి, సెప్టెంబర్8 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ వైరా ముఖ్య కార్యకర్తల సమావేశానికి శుక్రవారం కారేపల్లి నుండి భారీగా నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమా శంకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అసమ్మతి జ్వాలలు చెల్లరేగుతుంటే కేవలం వైరా నియోజకవర్గంలో మాత్రమే రాములు నాయక్ పిలుపుతో కార్యకర్తలు అందరూ ఏకతాటిపైకి వచ్చారన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని అధిష్టానం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒక పిలుపుతో మండలం మొత్తం తరలిందని ఇది కేవలం రాములు నాయక్ నాయకత్వానికి మచ్చుతునకగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర్ జలాలు విడుదల పట్ల రైతులు హర్షం

## సీ ఎం కేసీఆర్,ఎమ్మెల్యే సండ్ర కు రైతుల కృతజ్ఞతలు



**కల్లూరు, సెప్టెంబర్ 08 ( మనం న్యూస్):** వర్షాభావ పరిస్థతుల్లో ఎండిపోతున్న రైతుల పంటపొలాలను ఆదుకోవడం కోసం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో విడుదల చేసిన సాగర్ జలాలను మండలంలోని కప్పలబందం సాగర్ రెగ్యులేటర్ వద్ద బి అర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు జలాలను పరిశీలించారు. పసుపు, కుంకుమ ,పూలను వదిలి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, బి అర్ ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. మండల కన్వీనర్ డా,, లక్కినేని రఘు మాట్లాడుతూ పంటలు ఎండిపోయే పరి స్థితులు చూసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతుల పక్షాన ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం కేసీఆర్ తో మాట్లాడారని తెలిపారు. సాగర్ డ్యాం లో జలాలు తక్కువగా ఉన్నపటికీ రైతులను ఆదుకోవడంలో సాగర్ జలాలను విడుదల చేయించి తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సహా నియోజకవర్గ రైతులను ఆదుకోవడం హర్షణీయ ుమన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్రలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ పి అధికారులు, సర్పంచ్ నందిగాం ప్రసాద్, బి అర్ ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్ , సర్పంచ్ లు తల్లపురెడ్డి సత్యనారయణ రెడ్డి, గొల్లమందల ప్రసాద్, వల్లభనేని శ్రీనివాసరావు, పుసునూరి శ్రీనివాసరావు, గుర్రాల పెద్ద నర్సిరెడ్డి, యరమల చెన్నారెడ్డి, తల్లపురెడ్డి భద్రారెడ్డి, వల్లభనేని రవి, పెద్దబోయిన నారాయణ రావు, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ, శీలం నారాయణ రెడ్డి, మోదుగు నాగేశ్వరరావు, మంచాల బొడ్డెయ్య మరియు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం రాజులదేవరపాడు గ్రామపంచాయతీ నందు శుక్రవారం హోమియో డాక్టర్ శ్రీనివాస్ నాయక్, గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి కలకలు రాకుండా మందులు పంపిణీ చేశారు. హోమియో డాక్టర్ మాట్లాడుతూ ప్రతి గురువారం, శుక్రవారం, శనివారం, హాస్పటల్ నందు అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలు హాస్పటల్ కి వచ్చి అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జి శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### – ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకటమ్మ



**ఏన్కూరు, సెప్టెంబర్ 8(మనం న్యూస్):** పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బీరవల్లి వెంకటమ్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ వెంకటమ్మ మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య భద్రత గురించి వివరించారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్, వార్డు మెంబర్ రేసు రోశయ్య, ఆశా వర్కర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్ పావని, ఆంధ్రవాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన ఔట్సోర్సింగ్ సిబ్బంది



**పాల్వంచ, సెప్టెంబర్ 8 (మనం న్యూస్)ః** కలెక్టరేట్ ఎదుట విద్యాశాఖ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆందోళన కు దిగారు. బతుకమ్మలు ఆడి నిరసన తెలిపారు. సమగ్ర శిక్షాలో గత 15 ఏండ్లుగా పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం (మినిమమ్) టైమ్ స్కేల్ను అమలు చేయాలన్నారు. మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి, గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. భవిష్య నిధి (పీఎఫ్) సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గొర్రెల అభివృద్ధికి ఉచిత పోషకాల పంపిణీ

### ...ప్రారంభించిన ఎంపీపీ



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 08(మనం న్యూస్ ):** మండలంలోని నారంవారిగూడెం గ్రామ పంచాయతీ లోని రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల అభివృద్ధికి అవసరమైన 7 రకాల పోషకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ తో గొర్రెలను అందించటమే కాకుండా వాటి ఎదుగుదలకు ఆరోగ్య సమస్యలకి అవసరమైన పౌష్ఠిక పోషణ ఆహార పదార్థాలు, మందులను ఉచితంగా అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. దీనిలో భాగంగానే పోషక విలువల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మండల పార్టి అధ్యక్షులు బండి.పుల్లారావు, యువజన నాయకులు శెట్టిపల్లి రఘురాం, డాక్టర్ స్వప్న, ఎల్ ఎస్ ఏ మదర్ బసి, ఓ ఎస్ భవాని పాల్గొన్నారు.

## కేటీపీఎస్ నుంచి పాండురంగపురం మధ్య రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

### ...జనసేన పార్టీ డిమాండ్





**పాల్వంచ, సెప్టెంబర్ 8 (మనం న్యూస్)ః** పాల్వంచ నుంచి పాండురంగాపురం వెళ్లే ప్రధాన రహదారి అత్యంత దారుణంగా తయారైందని, పెద్దపెద్ద గుంతలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, అత్యవసర పరిస్థితులలో గర్భిణీలు స్త్రీలు హాస్పిటల్ కి వెళ్లాలంటే అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితులు లేవని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కేటీపీఎస్, యాజమాన్యం ,మున్సిపాలిటీ వాళ్లు ఈ రహదారి తమ పరిధిలోకి రాదంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, రహదారి మరమ్మత్తులు చేపట్టడం లేదని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు వేసిన శిలాఫలకాలే తప్ప రోడ్లు మరమ్మతులకు నోచుకోవటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కొత్తగూడెం ఇంచార్జ్ వేముల కార్తీక్, పాల్వంచ మండల అధ్యక్షులు ఓలపల్లి రాంబాబు, ఉపాధ్యక్షులు గజ్జల సంపత్ రామ్ వర్మ ,పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ ముత్యాల వీర బ్రహ్మం. ప్రధాన కార్యదర్శి .దేవా గౌడ్ .టౌన్ సెక్రెటరీ శివ గారు .భాస్కర్ . వేణు.పవన్. మల్లికార్జున్. సాయి శిశు.మధు. అశోక్ మరి కొంతమంది జన సైనికులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న విష జ్వరాలు

### డెంగ్యూతో విద్యార్థిని మృతి



**మధిర, సెప్టెంబర్ 8(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో గత కొద్ది రోజులుగా విష జ్వరాల బారినపడి అనేకమంది సతమతమవుతున్నారు. ఈ నేపద్యంలో గత వారం రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ తాటికొండ హైమావతి అనే విద్యార్థిని విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిలో గురువారం రాత్రి మృతి చెందింది. మడుపల్లి లో ప్రతి కుటుంబంలో ఒకరికి డెంగ్యూ, టైఫాయిడ్ విషజ్వరం వచ్చినట్లు గ్రామస్తులు వాపోతున్నారు. అందుకు గల కారణం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, దోమలు విపరీతంగా ఉండటం వలన విష జ్వరాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో ఉన్న మడుపల్లి పై మున్సిపాలిటీ అధికారులు సరైన దృష్టి సారించకపోవడంతో సైడ్ డ్రైనేజీ లేకపోవడం వలన మురికినీరు నిల్వ ఉండి దాంట్లో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో విష జ్వరాలు వస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే చాలామంది విష జ్వరాల బారిన పడి అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా మున్సిపాలిటీ పాలకమండలి సంబంధిత వైద్య బృందాలు మున్సిపాలిటీలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని మడుపల్లి కి చెందిన ప్రజల కోరుతున్నారు.

## పోషణ వారోత్సవాల్లో భాగంగా సామూహిక శ్రీమంతాలు









**దమ్మపేట, సెప్టెంబర్ 8(మనం న్యూస్)ః** దమ్మపేట మండలం మల్కారం సెక్టార్ పరిధిలోగల తాళ్లవమాడ అంగన్వాడి కేంద్రంలో పోషణ వారోత్సవాల్లో భాగంగా సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు తీసుకోవలసిన పౌష్టికాహార ఆవశ్యకతను వివరించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో లభించే పోషకాహారంతో పాటు మన ప్రాంతంలో కాలానికి అనుకూలంగా లభించే పండ్లు కూరగాయలు ఆకుకూరలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీదేవి, మల్కారం గ్రామ సర్పంచ్ రూప్ సింగ్, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 08 (మనంప్రతినిధి):** టెట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న టెట్ పరీక్ష నిర్వహణపై విద్యా, వైద్య, పోలీస్, పంచాయతి, మున్సిపల్, మిషన్ భగీరథ, విద్యుత్, ట్రెజరి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు (టెట్) నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ నెల 15న ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు, సాయంత్రం పరీక్ష నిర్వాహణకు 29 కేంద్రాల్లో మొత్తం 8,717 అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెంలో 16 కేంద్రాలు, పాల్వంచ మున్సిపాలిటీ లోని 6 కేంద్రాలు, మణుగూరు లో 8, భద్రాచాలంలో 7 కేంద్రాల్లో ఉదయం పరీక్ష జరుగుతుందని చెప్పారు. సాయంత్రం కొత్తగూడెం లో 16, పాల్వంచలో ఒకటి, మణుగూరులో 5, భద్రాచలంలో 7 కేంద్రాల్లో జరుగుతుందని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా అదనపు బస్సుల ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పరీక్ష నిర్వహణకు 380 మంది ఇన్విజిలేటర్లు, 148 మంది హాల్ సూపరింటెండెంట్లు, 37 మంది శాఖ పరమైన అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 9 మార్గాలకు 9 మంది రూటు అధికారులను నియమించామని చెప్పారు. ప్రతి కేంద్రంలో సి సి టి వి లు ఉండాలని చెప్పారు. మంచి నీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని చెప్పారు. సెల్ ఫోన్లు,



ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడవని చెప్పారు. ఈ సమావేశంలో ఏ ఎస్పి విజయ బాబు, డీఈఓ వెంకటేశ్వర చారి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, ఆర్టీసీ డివిఎం భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. టెట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సలహాలు, సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును సంప్రదించాలని ఆయన తెలియజేశారు. హెల్ప్ లైన్కొరకు పూసపాటి సాయి కృష్ణ 9396654181 నంబర్ కు కాల్ చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు.

## కారు గుర్తుకి ఓటేస్తాం..
## రేగా కాంతన్నని గెలిపిస్తాం

**ఇంటింటికి బిఆర్ఎస్ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ..**



**కరకగూడెం సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** ఇంటింటికి టిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీలో భాగంగా శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కొత్తగూడెం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ ఇంటింటికి కేసీఆర్ పథకాలు అనే నినాదంతో గ్రామంలోని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు తొమ్మిదేళ్ల పాలనలో నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకుంటూ వాటిని వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఆరు గుర్తుకు ఓటేసి రేగా.కాంతన్నాను ముచ్చటగా మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఈసం.సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు,మాజీ ఎంపిటీసి నిట్టా. ఏడుకొండలు సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిట్టిమల్ల.ప్రవీణ్,యువజన నాయకులు కొమరం. నాగేశ్వరరావు, తోలెం.ప్రవీణ్,కొర్స.విజయ్ పాల్గొన్నారు.

## సి సి రోడ్ల నిర్మాణానికి తీర్మానం ఇస్తే నాకేంటి ? అంటున్న సర్పంచ్

**...మండల అధికారులు స్పందించేనా ?**




**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):**

బూర్గంపహాడ్ మండల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు నిధులు మంజూరు చేయించారు. అభివృద్ధి లో భాగంగా సీసీ రోడ్లు ఇతర రోడ్లు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలో ఓ సర్పంచ్ మా గ్రామ పంచాయతిలో వేసే సీసీ రోడ్లకు ఇతర రోడ్లకు తీర్మానం ఇవ్వాలి అంటే నాకు పారితోషకం ఇవ్వాల్సిదేనని హుకుం జారీ చేశాడు. రోడ్లు వేసేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ నివ్వెరపోయి ఇలాంటి పారితోషికాలు చెల్లించే అవసరం లేదని నిర్మొహమాటంగా చెప్పి వెనక్కి వెళ్లిన్నట్టు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఇంకా ఎవరైనా రోడ్లు వేయడానికి ముందుకు వస్తారా ? ఇంత జరుగుతున్న మండలంలో సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లలేదా ? విషయం తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆ గ్రామ పంచాయతీ నీ కనిపెట్టి తగు చర్యలు తీసుకోవాలని అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పర్యవేక్షణ కొరవడిన మన ఊరు మనబడి పనులు

**... రెండు అడుగులు లేని ఫిల్డర్ గోతులు .. అయోమయంలో విద్యార్థులు భవిష్యత్తు**

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు ఎంపీపీ ఎస్ పాఠశాల పనులు ప్రారంభం కాకముందే నాణ్యత కొరవడి అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించాల్సి ఉండగా గోతులు తీసి వేసవి సెలవులు కావడంతో కాంట్రాక్టర్ దాన్ని మరిచారు. వర్షాలకు వాటిలో నీళ్లు నిండి బురదమయం కావడంతో ఓ పిల్లాడు ఆ పిల్లర్ల గోతిలో పడి స్వల్పకాయలు అయ్యాయి. అధికారుల ఆదేశాలతో కాంట్రాక్టర్ గోతులను పూడ్పించారు. జిల్లా అధికారుల ఒత్తిడితో ఆళ్లపల్లి మన ఊరు మనబడి ఏఈ కాంట్రాక్టర్ పై ఒత్తిడి తీసుకురాగా మరల గోతులను తీశాడు. ఆ గోతులను నాలుగు అడుగులు తీపించాడు. ఇటీవల వర్షాలు కురవడంతో మట్టి మొత్తం దాంట్లో కూరుకుపోయింది. వాటిని నామమాత్రంగా మట్టితొలగించారు. సరిపడా లోతు లేకపోయినప్పటికీ ఆ గోతిలో కంకర ఇసుక కలిపి లోకారంగా చేశారు. పిల్డర్ వేయడానికి పైన భూమికి కనీసం రెండు అడుగుల ఎత్తు మాత్రమే మిగిలి ఉంది. కనీసం ఫిల్లర్ల లోతు తీయకుండానే పిల్లర్లు ప్రారంభిస్తున్నారని ఇలా అయితే భవిష్యత్తులో భవనం ఎలా దృఢంగా ఉంటుందని సరైన ప్రణాళిక లేకుండా భవన నిర్మాని



చేపడితే విద్యార్థుల భవిష్యత్తు ఎలా అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధించిన అధికారి పర్యవేక్షణ లోపం వల్లే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఏఈ డీఈలు పర్యవేక్షించి విద్యార్థుల భవిష్యత్తు కి మెరుగులు దిద్దే మన ఊరు మనబడి మనలను ప్రణాళిక బద్దంగా నిర్మించాలని కోరుచున్నా రు.సంబంధిత ఏఈ సురేష్ ని వివరణ కోరగాఫిల్టర్ గోతులను లోతు తక్కువగా తీయించిన విషయమును గ్రామస్తులు మాకు తెలియజేయడం జరిగిందని అన్నారు వాటిని పర్యవేక్షించి సరైన ప్రణాళికతోనే నిర్మించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేడు మంత్రి పువ్వాడ, ప్రభుత్వ విప్ రేగా పర్యటన





**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పర్యటించనున్నారు. 1.30 గంటలకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా కళాశాల ప్రారంభోత్సవం, 2.00 గంటలకి బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించతలపెట్టిన ప్రభుత్వ హాస్పిటల్ శంకుస్థాపన చేయనున్నారని జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, పిఏసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసు రావు తెలిపారు.

## శిథిలావస్థకు చేరిన అంగన్వాడీ కేంద్రం

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల యాదవ్ బజార్ లో సెంటర్ నం:3 అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు చేరింది. స్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్నాయి వర్షపు నీరు కారుతున్నది. ప్రమాదం పొంచి ఉంది అని పిల్లలను అంగన్వాడి కేంద్రానికి తల్లిదండ్రులు పంపడం లేదు. సిబ్బంది మాత్రం వంటలు చేస్తున్నారు. వండిన వంటకాలు ఎవరికైన పెడతారా ? లేదా లెక్క కోసం వండుతున్నారా ? ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి కేంద్రాలు లపై తనిఖీలు చేస్తున్నారా ? లేక నామమంత్రంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ? మండల కేంద్రంలో పరిస్తితి ఇలా ఉంటే గ్రామాలలో ఇంకా ఎలా ఉంటుందో ? అర్థం



చేసుకోవచ్చు అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐసిడిఎస్ అధికారులు ఇట్టి అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక చొరవ తీసుకొని మరమ్మతులు చేపట్టాలని పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దు అని పిల్లల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మాజీమంత్రి సంభాని



**కూసుమంచి, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** పాలేరు నియోజక వర్గం లోని కూసుమంచి కి చెందిన్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చెన్ను వెంకటరమణ ,ఇటీవల పాముకాటుకి గురై హైదరాబాద్ మలకపేట్ యశోద హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ వారిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితుల గురించి వాకబుచేసి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు హాఫీజ్, చెన్ను రవి , చెన్ను యాదగిరి ,చెన్నుకోటయ్య ,ఇతరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఆక్రమణ పర్వం

## ...అనుమతులు లేని నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి

**మధిర, సెప్టెంబర్8(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీలోని రోజు రోజుకు ఎక్కువ అవుతున్న అక్రమణల పర్వం. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీర్పు ప్రజల విమర్శలు ఎలువెత్తుతున్నాయి. మున్సిపాలిటీలోని అనేకమంది ఆక్రమణలకు పాల్పడుతున్నారు ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లను సైడ్ డ్రైనేజీలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలను చేపట్టారు వీటిని తొలగించడంలోని మధిర మున్సిపాలిటీ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. దీనితో పాటుగా పలు ప్రాంతాల్లో మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు రాయకుండా నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించడానికి విమర్శలకు తావిస్తుంది. మధుర మున్సిపాలిటీలోని అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి గాని అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఏదో విధంగా మున్సిపాలిటీలోని కింద స్థాయి అధికారులను ప్రసన్నం చేసుకొని ఎంతోకొంత కాసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా అధికారులు చూసి చూడనట్లు ఉంటే రానున్న కాలంలో అనేక కాలువలు ఆక్రమణకు గురై వర్షాకాలంలో మధిర పూర్తిగా జలదిబ్బం దానికి గురవుతుందని పట్న ప్రజల అభిప్రాయపడ ుతున్నారు. మున్సిపాలిటీ రోడ్డుపై రేకుల షెడ్డును నిర్మిస్తూఅద్దెకు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సదరు వ్యాపారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే దారిలో రోడ్డుపైనే రేకుల షెడ్డు నిర్మాణం చేపడుతున్న కూడా అధికారుల స్పందించకపోవడాన్నిఇక్కడ దోచుకున్నోళ్లకు దోచుకున్నంత అన్న చందంగా మారిందని మధిర పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణ తొలగించుట, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మధిర పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# మొక్కుకున్న వారికి కొలువు బంగారం

## ..కోరికలు తీర్చే కాకరవాయి కనకదుర్గమ్మ
## ..ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్

**తిరుమలాయపాలెం,జ సెప్టెంబర్ 8 (మనం న్యూస్) :** కొంగుబంగారంగా కోరికలు తీర్చే కాకరవాయి కనకదుర్గమ్మ గ్రామంలో వేడుకలకు ఎప్పటినుండో పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం మేరకు ఆలయ ధర్మకర్త అయిన లక్కరాజు రత్న ప్రసాద్ ఏకైక కూతురు వెంకట సాయి సుప్రజకు ఉన్నత ఉద్యోగం రావటంతో ఉత్సవాల ఖర్చు ఆమె భరించినట్లు ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్ తెలిపారు. గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగకు ఇంటి ఆడపడుచుల్ని పిలిపించి కులమతాలకు అతీతంగా ఎంతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన భక్తుల వద్ద నుంచి ఆలయ అర్చకులు లక్ష్మీనారాయణ మూర్తి వేదమంత్రాల తో పూజలునిర్వహించారు. మొదట గ్రామంలో ఘనంగా బోనాలతో కనకదుర్గమ్మ అమ్మవారికి మంగళ వాయిద్యాలు మేళ తాళాలు మహిళల కోలాటాల మధ్య ఘనంగా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటినుండో పూర్వీకుల నుంచి వస్తున్న కనకదుర్గమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని దుర్గమ్మ గుడి శిథిలావస్థకు చేరడంతో ఆలయ ధర్మకర్త కోరిక మేరకు పది సంవత్సరాల క్రితమే ప్రస్తుతం ఉన్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి రెండు లక్షల రూపాయలు దుర్గా గుడి పున నిర్మాణం కోసం విరాళంగా ఆర్థిక సహాయం అందించిన ఘనత ఆయనదేనని ఆయన తెలిపారు. అంతేకాకుండా గుడికి భక్తులు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు ఐదు లక్షల రూపాయల వ్యయంతో సిసి నిర్మాణం చేపట్టారని ఆయన తెలిపారు. గ్రామంలో రైతులతో పాటు ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వీరబోయినక మౌనిక శ్రీనివాస్ సర్పంచ్ అన్నం లింగారెడ్డి గ్రామ పెద్దలు కాకి వెంకట్ రెడ్డి దంతాల బాలరాజు కొండా లక్ష్మీ నరసయ్య బోనగిరి మధు తాటికొండ ఆంజనేయులు చెల్లె తనీష్ కుమార్ వేణుగోపాల దేవస్థానం చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు అన్న గుండెబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మర్కోడు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం

## ...ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
## ...సర్పంచ్ కొమరం శంకర్ బాబు



**ఆళ్ళపల్లి సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలలోవర్ష కాలం ప్రభావంతో రోజురోజుకూ పెరుగుతున్న విషజ్వరాల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆళ్లపల్లి పీ హెచ్ సి ప్రభుత్వ వైద్యులు అర్వపల్లి రేవంత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించరు, ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో ముఖ్యఅతిథిగా మార్కోడు సర్పంచ్ కొమరం శంకర్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మండల ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు జ్వరాలు బారినపడకూడదని అవుతా వీధిలో అర్వపల్లి రేవంత్ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తు ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన 75 మంది రోగులకు సంబంధిత ఆరోగ్య పరీక్షలు చేయించి, తగిన మందులు, చికిత్స అందించి, వారికి తగిన ఆరోగ్య, వాతావరణం, పరిసరాల జాగ్రత్తలు, సరైన ఆహార సూచనలు ఇవ్వడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, వైద్య సిబ్బంది నరేష్, రమేష్, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన ఎస్ఐ



**కరకగూడెం, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** కరకగూడెం స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడి బదిలీపై జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కు వెళుతుండడంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాజా రామ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సన్మానించి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజారాం మాట్లాడుతూ... సీనియర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి నిబద్ధతతో విధులు నిర్వహించి బదిలీపై వెళుతుండడంతో ఆయన సేవలను మర్చిపోలేని అన్నారు. విధి నిర్వహణలో నీ భద్రతగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారని ఆయన తెలిపారు. బదిలీపై వెళ్తుండడం ఆయనకు పనిచేసే చోట మంచి గుర్తింపు రావాలని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పాపారావు రైటర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

**కూసుమంచి, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** కూసుమంచి మండలం పోచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ ఐక్యంగా ఉండి దేవాలయ నిర్మాణం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో రామ సహాయం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ పొట్ట అంజయ్య, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ,ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా, మాజీ మండలాధ్యక్షుడు చాట్ల పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ అష్టమి వేడుకలు జువభారత్ వెంకటేశ్వర స్వామి దేవాలయం

**పాల్వంచ, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** శ్రీకృష్ణ స్వామివారికి జన్మదినోత్సవం సందర్భంగా నవభారతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం పంచామృత అభిషేకాలు జరిగాయి. నవభారత్ పబ్లిక్ స్కూల్ హై స్కూల్ విద్యార్థులకు భగవద్గీత పద పోటీలు నిర్వహించి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పబ్లిక్ స్కూల్ తెలుగు పండితులు ప్రిన్సిపాల్ శ్రీశ్రీ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. నవమి లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ శరత్ బాబు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. దేవాలయ కన్వీనర్ శ్రీ జ్ఞాన మారుతి ప్రసాద్. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రధాన అర్చకులు ఎన్ శేషాచార్లు, మురళీ కృష్ణమాచార్యులు హాజరయ్యారు. సాయంత్రం స్వామివారికి గుంజల సేవ వైభవంగా జరిపించారు.



# విజయమారుతి శర్మకు డాక్టరేట్ ప్రదానం

**దమ్మపేట, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** దమ్మపేట మండలానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య వేద పండితులైన కామవరపు విజయ మారుతి శర్మ ను జ్యోతిష్య ఆగమ విభాగాల్లో ఆయనకున్న విద్య నైపుణ్యాలను గుర్తించి శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం నందు వేదిక్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దమ్మపేటకు చెందిన పలువురు ప్రముఖులు విజయ మారుతి శర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు



# మంచినీటి పైపులైన్లు లీకేజిలు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల – జిల్లాలోని ఎంపిఓడిఓలకు ఆదేశాలు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 8 (మనంప్రతినిధి) :** మంచినీటి పైపులైన్లు లీకేజిలు తక్షణం మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల యంపిఓడిఓలను ఆదేశించారు . శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో పారిశుద్య కార్యక్రమాలు , ఇంటింటి నుండి తడి , పొడి చెత్త సేకరణ , పంచాయతీ భవనాలు నిర్మాణం , హరితహారం , ఉపాధిహామి పథకం పనులు , మంచినీటి సరఫరా తదితర అంశాలపై పంచాయతీరాజ్ , వైద్య , మిషన్ బగీరథ , స్వీప్ కార్యక్రమాలు నిర్వహణ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లీకేజీలు వల్ల మురుగునీరు చేరి మంచినీరు కలుషితమవుతాయని , తద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మరమ్మత్తులు చేపట్టాలని చెప్పారు . మంచినీటి ట్యాంకులను 10 రోజులకొకసారి తప్పని సరిగా పరిశుభ్రం చేయాలని చెప్పారు . జిల్లాలో 286 పంచాయతీలకు భవనాలు మంజూరు చేశామని , వాటిలో 31 చోట్ల పనులు ప్రారంభించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు . వచ్చే వారంలో అన్ని పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు . మంగళ , శుక్రవారాల్లో ప్రతి ఇంటిలో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు జ్వరాలు ప్రబలే ప్రాంతాల్లో ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టడంతో పాటు , వైద్య క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు .ఉపాధిహామి పథకంలో పండ్ల మొక్కలు పెంపకానికి అవకాశం ఉన్నందున రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు . హరితహారం లక్ష్యం మేర పూర్తి చేయాలని చెప్పారు . తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు స్థల సమస్య ఉన్న మండల తహసిల్దార్లు , యంపిడిఓలు భూమి అందుబాటులో లేనట్లు ధృవీకరణ నివేదికలు అందచేయాలని చెప్పారు . ఓటుహక్కు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . ఈవియంల ద్వారా ఓటుహక్కు నమోదుపై జరుగుతున్న మాక్ పోలింగ్ను యంపిడిఓలు పర్యవేక్షణ చేయాలని చెప్పారు . జిల్లాలో 100 పాఠశాలలు , 70 కళాశాలల్లో ఎలక్ట్రో లిటరసి క్లబ్బులు ఏర్పాటు చేశామని , కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు , డిపిఓ రమాకాంత్ , జడ్పీ సీఈఓ విద్యాలత , ఉద్యాన అధికారి జినుగు మరియన్న , జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష , ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు , మిషన్ బగీరథ ఇంట్రా ఈఈ నళిని , పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాసరావు , మంగ్యా , యంపిడిఓలు , యంపిఓలు తదితరులు పాల్గొన్నారు

# వారం పది రోజుల్లో కొత్తగూడెం నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇస్తాం

– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గంలో, ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు, నిర్వాసితులైన నిరుపేదలకు, వారం పది రోజుల్లో ఇంటి స్థలాలు ఇస్తామని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మీడియా సమావేశంలో తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్తగూడెం పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రైల్వే శాఖ వారు, కొత్తగూడెం పట్టణంలోని చిన్న బజార్, పెద్ద బజార్ లకు ఆనుకుని ఉన్న రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో గత 40, 50 ఏళ్లుగా స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్న పేదలను రైల్వే శాఖ వారు ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఏడాది క్రితం వారి నివాసాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారని, నిరాశ్రయులైన వారికి ఇంటి స్థలాలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకుంటున్నానని వనమా తెలిపారు. రుద్రంపూర్ ప్రాంతంలో సింగరేణి ఓసి విస్తరణలో భాగంగా, మాయాబజార్, వనమా నగర్, ఎస్ ఆర్ టి కాలనీలో స్థిరనివాసం ఏర్పరచుకున్న ప్రజలను సింగరేణి సంస్థ వారు, ఇతర ప్రభుత్వ శాఖల వారు, విద్యుత్ కనెక్షన్ తొలగిస్తాం, ఇతర మౌలిక సదుపాయాలు అందకుండా చేస్తాం మీరు ఇళ్ళు ఖాళీ చేయండి అని నానా రకాల బాధలకు గురిచేసిన నేపథ్యంలో, వారి బాధలను తాను స్వయంగా సీఎం కేసీఆర్ వద్ద ప్రస్తావించానని, దీంతో తక్షణమే స్పందించినకెసిఆర్ సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ తో మాట్లాడి వారికి ఇండ్ల స్థలాలు ఇప్పించాలని వారిని ఇబ్బంది పెట్టవద్దని విజ్ఞప్తి చేసిన మేదట వారికి కూడా వారం పది రోజుల్లో ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేస్తున్నానని వనమా తెలిపారు. ఇది కాకుండా పాత కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పక్కనే 22 ఎకరాల భూమిలో 900 నుండి 1000 మంది వరకు పేదలకు ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేస్తున్నానని ఎంఎల్ఏ వనమా తెలిపారు.కొత్తగూడెం నియోజకవర్గాన్ని 3 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని, కొత్తగూడెం పట్టణంలో ప్రవహిస్తున్న ముర్రేడు వాగు వలన ప్రతి ఏడు కోతకు గురై ప్రజలు ఇండ్లను కోల్పోతున్నారని వారి కోసం 35 కోట్ల రూపాయల వ్యయంతో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుపుతున్నామని ఎమ్మెల్యే వనమా తెలిపారు. పాల్వంచలోని చింతలచెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, మినీ ట్యాంక్ బండ్ సెంట్రల్ లైటింగ్ తో పాటు ప్రజల ఆహ్లాదం కోసం బోటింగ్ షికార్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అనుమ తెలిపారు. 95 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగానే పాత కొత్తగూడెం పెనుబల్లి బ్రిడ్జి 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం జరగనున్నదని ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు వనమా రాఘవేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ భూక్య సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ముత్యాలమ్మ పండుగ ప్రతీతి

## శ్రీముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 8(మనం న్యూస్):** గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల ఆచారాల్లో ప్రధానమైన అంశమని వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్ అన్నారు. గురువారం పెనుబల్లి మండలం వంగాముత్యాలబంజర్ గ్రామంలో ముత్యాలమ్మ పండగ సందర్భంగా ముత్యాలమ్మ గుడి లో ప్రత్యేక పూజలు చేసిన సందర్భంగా వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్ మాట్లాడుతూ పూర్వకాలం నుండి గ్రామదేవతలు ప్రజలను, పశు,పక్షాదులను పాడిపంటలను మహమ్మారల నుండి కాపాడుతాయని గొప్పగా విశ్వసిస్తారని తెలిపారు. ముత్యాలమ్మ తల్లి దయతో పాడిపంటలు కలగాలని పశుపక్షాదులు ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సీఎం కేసీఆర్ గ్రామ దేవతల ఉత్సవాలకు పెద్దపీట వేశారన్నారు. స్థానికంగా ఉన్న ఆలయాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశారన్నారు, కెసిఆర్ నాయకత్వంలో ప్రతి సంక్షేమ పథకం సత్తుపల్లి నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి ప్రతి ఒక్క పథకాలు చేరడానికి మన ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య కృషితో ప్రభుత్వం ప్రజల విశ్వాసాలలో భాగస్వామ్యమై పండుగల కు ఆదరణ పెంచిందన్నారు. గ్రామ ప్రజలకు ముత్యాలమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## గుంతల మయంగా మారిన ప్రధాన రహదారి

### ఇబ్బంది పడుతున్న వాహనదారులు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రధాన రహదారి గుంటలమయం గా మారిపోవడంతో పట్టణ ప్రజలు వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ(ఎమ్మెల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు డి పొన్నంచంద్ పేర్కొన్నారు. ఇటీవల కురిసిన కొద్ది పాటి వర్షానికే రోడ్డ నిండా నీరు చేరడంతో చిత్తడిగా మారి నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. గత నాలుగు ఐదు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులు తదితర ఆఫీసులు వెళ్లే రహదారులన్నీ ధ్వంసం అయినా కూడా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేద న్నారు. ఇప్పటికైనా గోతులను పూడ్చించాలని కోరారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మరొకసారి నియమితుల య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తనపై నమ్మకంతో మరొకసారి మండల అధ్యక్షులుగా నియమించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని, పినపాక గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు..అదేవిధంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## 14 వార్డులో ఆరుగురు దళిత కమిటీ సభ్యులు ఎన్నిక...



**ఇల్లందు, సెప్టెంబర్ 08 (మనం న్యూస్):** ఎంఎల్ఏ భానోత్ హరి ప్రియ నాయక్ సూచనల మేరకు శుక్రవారం 24వార్డ్ లలో ఆరుగురు సభ్యుల తో దళిత కమిటిని నియమిం చారు.దళిత బంధు కమిటీ అధ్యక్షులు దళిత రత్న మేకల శ్యామ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం స్థానిక 14 వార్డు కౌన్సిలర్ సంద బిందు ఆధ్వర్యంలో శుక్రవారం 14వ వార్డు నందు ఆరుగురు దళిత కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ని ఉద్దేశించి కౌన్సిలర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బానోతు హరిప్రియ ని ఎంఎల్ఏ గా, గెలిపించుకుందా మన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను, ప్రజలకు మరో మారు వివరిస్తూ, ఇలాంటి పథకాలు పునారావృతం కావాలి, అంటే ఎంఎల్ఏ గా బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్ ని భారీమెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కమిటీ సభ్యులు సంద ప్రవీణ్ , ఉద్యమ కారులు ఆదూరి రవి, వసంత్ , రాచపల్లి శ్రీను, బొప్పి భాగ్య, అబ్బూరి సునీల్, బోశాల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు,

# రూ.500కే గ్యాస్ సిలిండర్

**– టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ –16,19, 20వ వార్డుల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 08 (మనం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డకు గ్యాస్ సిలిండర్ 500వందలకే ఇస్తుందని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి 16,19,20 వ వార్డుల్లో ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని, వచ్చిన వెంటనే ప్రజలకు ఏటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని వివరించుకుంటూ, కరపత్రాలు పంచుకుంటూ వెళ్ళారు. ఏ గడపకి వెళ్లినా ప్రజలు వారి బాధలు చెప్పుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మా జీవితాలు మారతాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే భూమి లేని నీరు పేదలకు ప్రతి ఏడాది 12 వేల రూపాయలు అందిస్తుందని,,ఇందిరమ్మ ఇంటికి 5లక్షలు సహాయం, రైతులకు 2లక్షలు రుణమాఫీ, 500వందలకే గ్యాస్ సిలిండర్,అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 2లక్షల ఉద్యోగాలు విడుదల చేస్తుందని, వెనకబడిన కులాల వారందరికీ ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ పథకం క్రింద 5లక్షల వరకు ఉచిత వైద్యం, నిరుద్యోగులకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి , రైతులకు,కౌలు రైతులకు 15వేల రూపాయల పెట్టుబడి సహాయం,18సం'పై బడిన విద్యార్థులకు ఎలెక్ట్రిక్ స్కూటర్,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఇల్లు లేని ప్రతి యస్సీ,ఎస్టీ,కుటుంబానికి ఇంటి స్థలం,ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు,కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్,పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి,మైనార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు జెరినా,కాంగ్రెస్ నాయకులు పాంచాల నాగభూషణం,జక్కుల శ్రీనివాస్,చంద్రగిరి సత్యనారాయణ ,సాంబయ్య,సుబ్బారెడ్డి,నాగేశ్వరావు,ఫైజుద్దీన్,భాను ,సాగర్,సాయి, సందీప్,సంతోష్,రిషి,వినోద్ ,పల్లపు పర్మేష్,పాషా,వినయ్,వీరబాబు,దామోదర్, దినేష్,గణేష్,సాయి,దుర్గారావు,యాకూబ్,బత్తుల సతీష్,జీవన్,భద్రరావు, వీరాంజనేయులు, ప్రవీణ్,ఉపేందర్, బన్ను,హేమంత్, ప్రశాంత్,దాసు,జవిద్, డేవిడ్,కంతం సాయి తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పల్లె ప్రగతి బాటలో..

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** ఇంటింటికి తెలంగాణ అభివృద్ధి కార్యక్రమలు ప్రజలకు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ మండలం టేకులచెరువు గ్రామ పంచాయతీ లో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమల గురించి వివరిస్తూ, దేశంలో ఇప్పటి వరకు ఏ పార్టీ చేయలేని అభివృద్ధిని తొమ్మిదేళ్లలోనే బీఆర్ఎస్ చేసి చూపించిందని పేర్కొన్నారు. ఒక రూపాయికి కిలో బియ్యం పథకం, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళ, వికలాంగులకు 'ఆసరా' పేరుతో పెన్షన్ వంటి పథకాలు ప్రవేశపెట్టారని ఇప్పటి వరకు బీఆర్ఎస్ సర్కారు చేసిన పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నార. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు సర్పంచ్ సొంపాక నాగమణి మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మేకల సతీష్ సారాపాక టౌన్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు యువజన నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు, గ్రామనాయకులు, కార్యకర్తలు,గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ ఫైవ్ హామీతో వస్తున్నాం....!

- అధికారం పక్కాగా కాంగ్రెస్ దే...
- జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు
- రఘునాథపాలెం మండలంలో గడప గడపకు కాంగ్రెస్



**ఖమ్మం, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** రూ.500 కే వంటగ్యాస్... నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు.. ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షలు...రైతులకు రూ.2లక్షల రుణమాఫీ... అర్హులైన ప్రతిఒక్కరికీ రూ. 4వేల పెన్షన్ ఇలా ఐదు డిక్లరేషన్ అమలు హామీ తో తెలంగాణలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తలపడబోతున్న తమదే అధికారమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఖమ్మం మాజీ డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం రఘునాథపాలెం మండలంలోని కె.వి. బంజార, మూలగూడెం, మంగ్యా తండా గ్రామాల్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో సిద్ధంగా ఉందని తెలిపారు. అధికారంలోకి రావడమే తరువాయి పై డిక్లరేషన్లతో పాటు ఇంకా అనేక రకాలైన సంక్షేమ పథకాలను తమ పార్టీ అమల్లోకి తీసుకువస్తుందన్నారు.

## ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు



**కూసుమంచి, సెప్టెంబర్ 8(మనం న్యూస్):** సంక్షేమ పథకాలకు, స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వ్యక్తిగత సహాయ సహకారాలకు ఆకర్షితులై కూసుమంచి మండల కేంద్రానికి చెందిన 34 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, మాజీ మండలాధ్యక్షుడు చాట్ల పరశురాం, గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు, స్థానిక నాయకులు నల్లగాటి నాగయ్య, ఆళ్లగడప జానకి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజేష్ బదిలీని వెంటనే నిలిపివేయాలి

**పగిడికత్తుల రామదాసు, మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్**



**నేలకొండపల్లి, సెప్టెంబరు 8 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ రాజేష్ బదిలీని వెంటనే నిలిపివేయాలని ఇఫ్టూ పాలేరు డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డాక్టర్ మురళీ కృష్ణ కు వినతి పత్రం అందజేశారు. హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శిథిలావస్థలో ఉన్న హాస్పిటల్ కు కొత్త భవనం నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రా బిక్షం, నేలకొండపల్లి మండల సిపిఐ నాయకుడు కాశబోయిన అయోధ్య, దాసరి వంశీ, మెట్టెల సాయి, యువజన నాయకుడు పగిడికత్తుల నవీన్, నేలకొండపల్లి మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కనకమ్మకు మట్టా దయానంద్ నివాళి



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 8 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో పెద్దలు గుంటూ జయరాజు తల్లి కనకమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆమె మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఒంటెద్దు సాయిలు, కొండ జయరాజు, బొందల రాంబాబు, గుంటూ రమేష్, బలగాని చందు, అత్తిలి వెంకట్, దండు నాగేశ్వరరావు, ఎలమర్తి సత్యనారాయణ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

ఖమ్మం | www.manamnews.com | epaper.manamnews.com | శనివారం | ఖమ్మం | 9 09 2023 | Follow : @Manamnews | మనం | 9

# అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ చిరస్మరణీయుడు

## –23వ వర్ధంతి సభలో పోతినేని



**ఖమ్మం, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** విద్యుత్ పోరాటంలో అమరుడైన సత్తెనపల్లి రామకృష్ణ చిరస్మరణీయుడని, సంస్కరణల వ్యతిరేక పోరాట యోధులకు ఆదర్శప్రాయుడని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని రామకృష్ణ స్థూపం వద్ద ఖమ్మం 1 టౌన్ కార్యదర్శి ఎం.ఎ.జబ్బార్ అధ్యక్షతన జరిగిన రామకృష్ణ 23వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ నాడు కమ్యూనిస్టులు, సిపిఎం పార్టీ, సంస్కరణల విషయంలో ఏం చెప్పిందో నేడు అన్ని రంగాలలో అదే జరుగుతుందని, సంస్కరణల దుష్ఫలితాలు కనపడుతున్నాయని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యుత్ నియంత్రణ అమలు చట్టం తీసుకొచ్చిందని దీని వలన పేద ప్రజలకు, రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. నేడు అన్ని రకాల వస్తువుల ప్రత్యక్ష ధరలలో పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, ఉన్న ఉద్యోగాల కుదింపు, డాలర్తో రూపాయ విలువ పతనం, పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కనీస వేతన సమస్యలు, మహిళల ఇబ్బందులు, వ్యవసాయ కూలీల సమస్యలు, మతోన్మాదం రోజు రోజుకు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని విమర్శించారు. నేడు టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు కూడా ప్రపంచ బ్యాంక్ విధానాలనే అవలంభిస్తున్నాయని, ప్రజలపైన భారాలు మోపుతున్నాయని అన్నారు. సత్తెనపల్లి రామకృష్ణ పోరాట పటిమను నేటి యువతరం ఆదర్శంగా తీసుకొని ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాస్, దొంగల తిరుపతిరావు, నవీన్రెడ్డి, బండి పద్మ, పిన్నింటి రమ్య, వాసిరెడ్డి వరప్రసాద్, మెరుగు సత్యనారాయణ 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, మెరుగు రమణ, బాగం అజిత, సత్తెనపల్లి శ్రీను, నర్రా రమేష్, బేగం తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయ పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## –జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 08 (మనం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో నేడు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి (న్యాయమూర్తి) తెలిపారు.తమమీద కానీ, తమకు తెలిసిన వాళ్ల మీద కానీ, తమ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు మంచి అవకాశమని తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులు అప్పిలు కు అవకాశం లేని అంతిమ తీర్పేనని అన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కాంపౌండబల్ కేసులు, సివిల్ కేసులు,యాక్సిడెంట్ కేసులు చిట్ ఫన్డ్ కేసులు,భూతగాదాలు కు సంబంధించిన కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, బ్యాంకు ప్రి –లిటిగేషన్ కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

# శుచీ, శుభ్రంతా లేని మధ్యాహ్న భోజనం

## ... పిల్లల ఆరోగ్యాలతో చెలగాటం








**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలో సారపాక పంచాయతీ లో గల మసీద్ రోడ్ లో ప్రాథమిక పాఠశాల నందు ఇష్టానుసారంగా శుచీ శుభ్రత లేని మధ్యాహ్న భోజన వంటలు వండి పిల్లల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్నారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతి సరిగా లేదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిగ్గా వంటలు వండకుండా మాడిపోయిన అన్నం కూరలు పాడైపోయిన గుడ్లను ఇస్తూ ఇష్టం ఉంటే తినండి లేకపోతే లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, వారికి నచ్చిన విధంగా వంటలు వండి పిల్లలను అనారోగ్య పాలయ్యే విధంగా చేస్తున్నారని తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మధ్యాహ్న భోజనం వండే వారిపై తగిన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# సీతారామ కెనాల్ లో అపహరణకు గురైన ఐరన్ ప్లేట్లు పట్టివేత...



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 8 (మనం న్యూస్ ):**
ఇటీవల సీతారాం కెనాల్ లో 8 ఐరన్ ప్లేట్స్ దొంగలించగా దొంగలను ఎస్ఐ షాహీన శుక్రవారం తమ సిబ్బందితో పట్టుకున్నారు. తమ సిబ్బందితో ఒడ్డుగూడెం వెళ్తుండగా గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో వారిని విచారించారు. సీతారామ కెనాల్ పనులకు సంబంధించి ఎనిమిది ఐరన్ ప్లేట్స్ దొంగలించింది అంగీకరించారు. వెంటనే వారిని స్టేషన్కు తీసుకెళ్లి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో ఊకే శ్రీరామ్, సున్నం శివప్రసాద్, సున్నం కోటేశ్వరరావు,ఊకే శ్రీకాంత్ ఉన్నట్లు తెలిపారు.

# సింగరేణి ఆధ్వర్యంలోఉచిత మెడికల్ క్యాంప్




**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 08 (మనంప్రతినిధి):** సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, కొత్తగూడెం ఏరియా జి.ఎం ఎం షాలెంరాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ పరిసర ప్రాంత ప్రజలకు శుక్రవారం చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించిన మరియు ఊబకాయం, కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సును నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జీకే.ఓ.సి పి.ఓ రమేష్ మరియు కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం. డి రజాక్ హాజరయ్యారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి రుద్రంపూర్ హాస్పిటల్ డాక్టర్ జేతురామ్, స్టాఫ్ నర్స్ సీమ మరియు వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరైన 67 మందికి చెక్కెరవ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయానికి, కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేశారు. వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్ధతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ. ఎం. శ్రావణ్ కుమార్, ఫిట్ సెక్రటరీ సిహెచ్.నాగరాజు, ఎంపీటీసీ, మల్లికార్జున్ , సర్పంచ్ పి.సుజాత, ఉపసర్పంచ్ పి. స్రవంతి, సెక్రటరీ ఎం.జ్యోతి మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# టిడిపి ఖమ్మం అసెంబ్లీ ఇన్ఛార్జిగా కూరపాటి



**ఖమ్మం, సెప్టెంబర్ 8(మనం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి గా పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లుని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియమించారు. కూరపాటి నియామకం పట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు వడ్డేం విజయ్, రాష్ట్ర కార్యదర్శి నాగండ్ల మురళి, మహిళా రాష్ట్ర కార్యదర్శి మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, మంగమ్మ, నగర నాయకులు గుండె పిన్ని నాగేశ్వరావు పారిస్ వెంకన్న, కటిక నారాయణ, సత్యనారాయణ, ఎర్రం జేమ్స్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# పర్యావరణం పరిరక్షణకు పాటుపడాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్ సెప్టెంబర్ 8(మనం ప్రతినిధి):** పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలా దోహదపడాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో స్కూల్ ఎర్త్ క్లబ్స్ పురస్కరించుకొని చేపట్టిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. పర్యావరణం పై రూపొందించిన పోస్టర్లను పుస్తకాలను కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆవిష్కరింప చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఐదు ముఖ్యాంశాలను వివరించి వాటిపై అవగాహన పొందాలన్నారు ముందుగా భోజనం వృధా చేయరాదని దాని వెనుక కర్షకుల కష్టాన్ని వివరించారు ఎనర్జీ సేవింగ్ పై దృష్టి పెట్టాలన్నారు విద్యుత్ వినియోగం పై వివరిస్తూ అవసరం మేరకే వినియోగించుకోవాలని దుర్వినియోగం కానీయ రాదన్నారు విద్యుత్ తయారు ఖర్చుతో కూడుకున్నదని తెలియజేశారు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు ఉదయం లేచిన దగ్గర నుండి వినియోగించే బ్రష్ తో రాత్రి నిద్రించే వరకు ప్లాస్టిక్ వస్తువులను వాడరాదన్నారు. స్కూల్ ఎర్త్ క్లబ్స్ భూ పరిరక్షణకు యువ నాయకత్వాన్ని అందిస్తున్నందున స్వాగతిస్తున్నామన్నారు తెలంగాణ రాష్ట్రం ఆరు జిల్లాలు ఈ కార్యక్రమాన్ని చేపడుతుండగా మహబూబాబాద్ లో 10 పాఠశాలలు ఎంపిక చేయడమే కాక ప్రారంభించుకోవడం లో కూడా వ ఒ ం ద ం న్నా వ ం న్నా ర ం. జిల్లాలోని మోదుగుల గూడెం, చర్ల పాలెం, ఆమనగల్, గుర్తూరు, కాంపల్లి, పెద్దవంగర, మరిపెడ దంతాలపల్లి, గూడూరు, మహబూబాబాద్, పాఠశాలలో ఉన్నాయని ఆయా పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఎర్త్ క్లబ్ లీడర్లుగా ఎంపిక చేసి వారికి ఆగస్టు 28 29 తేదీలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా తీసుకెళ్లేందుకు భగీరథ ప్రయత్నం చేపట్టడం జరిగిందన్నారు. యువ ఎర్త్ లీడర్లకు బ్యాడ్జీలను అందజేసి గుర్తింపుని ఇచ్చారు అనంతరం భూ పరిరక్షణకు పాటుపడతామని వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ విద్యాశాఖ అధికారి రామారావు సైన్స్ అధికారి అప్పారావు వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు రవీందర్రావు స్కూల్ టెన్త్ క్లాస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లీలా లక్ష్మారెడ్డి సిజిఆర్ ప్రతినిధి వెంకటేష్ పది పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని జయప్రదం చేయండి

**తొర్రూరు సెప్టెంబర్ 08 (మనం న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 38వ వర్ధంతి సభలను గ్రామ గ్రామాన వాడవాడనా నిర్వహించి జయప్రదం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అమరవీరుల యాదిలో సెప్టెంబర్ 10 నుండి 26 వరకు సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని కరపత్రాన్ని తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పున్నం సారయ్య, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నల్గొరి రామలింగం మాట్లాడుతూ అమరవీరుల వ్యాధిలో వీరనారి చిట్యాల ఐలమ్మ విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన సత్తెనపల్లి రామకృష్ణ లను స్మరించుకుంటూ గ్రామ గ్రామాన సభలు సమావేశాలు



ర్యాలీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్, సహాయ కార్యదర్శి చింతల మధు, నాయకులు కొండ్రాతి రామకృష్ణ, మడిపెద్ది కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు.....

## గార్ల బయ్యారం సిఐ బాబూరావు



**గార్ల సెప్టెంబర్ 8(మనం న్యూస్):**–నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వహనాలు నడపడం వలనే రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని గార్ల బయ్యారం సిఐ బాబురావు అన్నారు. శుక్రవారం గార్ల వర్తక సంగంలో ఆటో,ఆటోట్రాలీ డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బయ్యారం సిఐ పాల్గొని మాట్లాడుతూ ఆటో క్యాబ్ డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు .ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై వెంకన్న , పోలీస్ సిబ్బంది, ఆటో ట్రాలీ డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యానాయక్ పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

**దంతాలపల్లి సెప్టెంబర్08 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డి యస్ రెడ్యానాయక్ ను విమర్శించడం సరైనది కాదని భారత రాష్ట్ర సమితి ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మద్దిరాల వీరస్వామి అన్నారు.,బిజెపి నియోజకవర్గ నాయకురాలు నరసింహులపేట జెడ్పిటీసీ భూక్యా సంగీత,తన స్థాయిని మించి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను విమర్శిస్తున్నారని అన్నారు, సంగీత కు జెడ్పిటీసీ, ఎంపీటీసీ టికెట్లు ఇచ్చి గెలిపించిన రెడ్యానాయక్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అను నిత్యం డోర్నకల్ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేసే నాయకుడి పై తప్పుడు స్టేట్మెంట్లు ఇవ్వకూడదని అన్నారు, ఆమెకు రాజకీయ జీవితం ఇచ్చింది రెడ్యానాయక్ అని మరిచిపోవద్దని అన్నారు, మరోసారి ఇష్టం వచ్చినట్టుగా విమర్శిస్తే ఉపేక్షించమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు నరేష్ రామానుజపురం సర్పంచ్ ధర్మారపు నాగయ్య, నాయకులు ఉప్పలయ్య వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

# సీఎం పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు

## మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**మహబూబాబాద్ సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గతంలో ఉన్న పార్టీలకు రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సుమారు యాభైమంది కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్వయంగా బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...సీఎం కేసీ ఆర్ పథకాలే అందరినీ పార్టీలోకి చేరేలా చేస్తున్నాయని పార్టీలోకి చేరిన అందరినీ కపడుకుంటానని అందరూ సీఎం కెసిఆర్ కి అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలకు ప్రభుత్వం అండ

## ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**మహబూబాబాద్ సెప్టెంబర్ 08 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకురుస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ అన్నారు.మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామంలో శుక్రవారం యాదవ కుటుంబాలకు 36 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను అందజేశారు. గ్రామస్థులు ఎమ్మెల్యే శంకర్ నాయక్ కి భారి ర్యాలితో ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే శంకర్ నాయక్ వారితో కలిసి డాన్స్ వేశారు.లబ్ధిదారులకు గొర్రెలు పంపిణి చేసి వారితో మాట్లాడారు. గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20 మంది ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు.సీఎం కెసిఆర్ ప్రతి పేద కుటుంబానికి సహాయ సహాకరలు అందిస్తూ అందరినీ అధుకుంటున్న గొప్ప సీఎం కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,పార్టీ కార్యకర్తలు యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలి

**తొర్రూర్ సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూర్ ఐసిడిఎస్ ఆఫీసులో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ తోరూర్ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ కు సెప్టెంబర్ 11వ తేదీ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. అనంతరం యూనియన్ నాయకులు పసుల స్వరూప, లక్ష్మీ నరసమ్మ లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అతి తక్కువ రిటర్మెంట్స్ బెనిఫిట్స్ నిర్ణయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నట్టు సమ్మె నోటీసు అందించి నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శైలజ, సుకన్య మంజుల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

**గార్ల సెప్టెంబర్ 08(మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పి చైర్మన్ కోరం కనకయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారంనాడు స్థానిక కృష్ణతార ఫంక్షన్ హల్ గార్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కోరం కనకయ్యతో కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, గుండా వెంకట్ రెడ్డి,కట్టా శ్రీనివాస్, భూక్య అశోక్, యాకూబ్ పాషా,లెనిన్, వీరేందర్ పాల్గొన్నారు.

